# తృప్తి ★

రచన;
శ్రీ ఎర్రోజుసత్యం.

(గత పంచిక తరువాయి)

"ఎప్పుడో చేయించనవసరంలేదు ఇప్పుడే చేయించుమంటున్నాను" అధికారి ధోరణిలో అంది రాధ. మూర్తికి చాలా కోపంవచ్చింది.

"ఇప్పుడు చేయించను ఎప్పుడూ చేయించను ఏం చేస్తావ్?" అన్నాడు మూర్తి.

"అయితే నేను మీతో ఉండలేను వెళ్తాను" రాధ అంది.

"ఎక్కడికి?" మూర్తి ప్రశ్న.

"మావాళ్ళింటికి" రాధ జవాబు.

"వెళ్ళొచ్చు ఆపేవారెవరు లేరిక్కడ"

"చాలా సంతోషం" అంటూ రుసరుసలాడుతూ వెళ్ళి సూట్‌కేసులో బట్టలు సర్దుకొనివచ్చింది రాధ.

"వెళ్తున్నాను" అంది చురచురచూస్తూ.

"చెప్పడం అనవసరం నీ ఇష్టం" అన్నాడు మూర్తి పేపర్లో చూస్తూ.

"ఎంత గర్వం మనిషి" అనుకుంటూ బస్ స్టాండు వైపు నడిచింది రాధ.

★ ★ ★

రాధ వెళ్ళి నెలరోజులైంది. కృష్ణమూర్తి హోటల్లో తింటూ ఆఫీసుకి వెళ్తున్నాడు. ఇద్దరిలో పంతాలు పట్టింపులూ పెరిగాయి. తల్లిగారింటిలో తగిన బుద్ధి తెచ్చుకొని, తనే వస్తుందనుకుంటున్నాడు మూర్తి. వంటచేసుకోలేక, తను లేనికొరత తీర్చుకోలేక, నగలు చేయించుకొని తనే వచ్చి బ్రతిమాలాడి తీసుకొని వెళ్తాడనుకుంటుంది రాధ.

రెండు నెలలు గడిచాయి, రాధ తల్లిగారింటిలో కలవరం బయలుదేరింది, విషయమంతా తెలుసుకొన్న తలిదండ్రులు రాధను మెత్తగా మందలించారు. రాధ తండ్రి చంద్రమూర్తి అల్లునికి ఉత్తరం వ్రాశాడు. తెలియనితనంలో అమ్మాయి అలా వచ్చేసిందని అమ్మాయినీ మమ్మల్నీ క్షమించి వచ్చి రాధను తీసుకొనిపొమ్మని అందులోని సారాంశం. కృష్ణమూర్తికి వెళ్ళాలనిపించలేదు, అందుకనే పోలేదు. మరో మూడు నెలలు గడిచాయి, ఒకనాటి సాయంత్రం కృష్ణమూర్తి ఏదో పేపరు చదువుతూ కూర్చున్నాడు, తలుపు చప్పుడైతే వెళ్ళి తలుపులు తీశాడు, ఎదురుగా రాధ.

రాధను చూడగానే ఆశ్చర్యపడ్డాడు మూర్తి. 'ఓహో రాధాదేవిగారా! ఈనాటికి జ్ఞాపకమొచ్చిందన్నమాట ఇల్లు' అనుకుంటూ వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు మూర్తి.

'ఏమండీ! ఇంకా నామీద కోపంపోలేదా? నన్ను క్షమించండి' అంటూ మూర్తి కాళ్ళపై పడింది రాధ ఏడుస్తూ.

రాధలోవచ్చిన ఈ మార్పునకు దిగ్భ్రాంతి చెందాడు మూర్తి, ఆమెను లేవదీస్తు 'లే రాధా ఏమిటి బేలతనం' అంటూ ఆమెను ఓదార్చాడు.

'నన్ను క్షమించాననండీ పాపిష్టిదాన్ని నగలు నగలూ అంటూ, రోజూ మిమ్మల్ని బాధపెట్టేదానినే కాని పరిస్థితులను అర్థంచేసుకోలేకపోయాను. నగలు వద్దు, ఏమీ వద్దు, నాకు మీ ప్రేమే కావాలి' అంది రుద్ధకంఠంతో.

'నగలంటే పడి చచ్చేదానివే, ఇంత మంచి మార్పు నీలో ఎలావచ్చింది రాధ?' అని అడిగాడు మూర్తి ఆమెను దగ్గరికి తీసుకొంటు.

'పాపిష్టిదాన్ని, ఆనాడు మీతో తగువులాడి మావాళ్ళింటికి వెళ్ళాను కదా?!'

---

'చందర్ అమ్మాయి స్థితి ఇలా ఉండగా నీవు వెళ్ళుతావా?'

'నన్నేంచేయమంటారు కాలుసరయ్యేదాకా మీవద్దే ఉంచుకోండి' అంటూనే కదిలాడు, చందర్ అనుసరించింది అతని తల్లి.

చందర్ వెళ్ళినపుడు అయినచప్పుడు సీత గుండెలోని చప్పుడు ఆపింది.

డాక్టర్ పెదవి విరిచాడు. సీతపై మల్లెపూవులాంటి తెల్లని గుడ్డ కప్పింది సిస్టర్. కన్నవారు శోకసముద్రంలో మునిగారు.

అక్కడున్న అభాగ్యులకు ఆనందంగావుంది ఎందుకో కాదు ఖాళీ అయిన బెడ్ దొరుకుతుందేమోనని.

MAHENDRA

పంపులు - మోటారులు

మీరు...
ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు మరియు మోటారులను
అమర్చండి.

"మహేంద్ర" ఎలెక్ట్రిక్ మోటారులు మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు సింగిల్ ఫేస్, 3 ఫేస్ మోనోబ్లాక్స్ కప్పుల్డ్ సెట్ మరియు బెల్ట్ పంపులు అన్ని సైజులలోనూ దొరుకును.

ఆంధ్ర ప్రభుత్వము వారిచే తక్కావి కంతులలో అంగీకరించబడినది.

వివరములకు

ఫోన్ : 30188. గ్రాం : "మహీపంప్"

MAHENDRA
ENGINEERING WORKS
Coimbatore - 641037.

అసలు విషయం తెలుసుకున్నాక మావాళ్ళు నన్ను చాలా కోపగించారు, నాదే తప్పన్నారు, అంతకన్న ముఖ్యమైన విషయం నా స్నేహితురాలైన హేమ జీవితాన్ని చూశాక నన్ను నేను తెలుసుకున్నాను మన పెళ్ళి అయినతర్వాతే హేమ పెళ్ళి జరిగింది.

హేమ భర్త గొప్ప త్రాగుబోతు, ఆమెపై ఉన్న నగలేగాక, ఇంటిలోని ఆస్తినంతా త్రాగడానికే అర్పించాడు, అంతటితో ఆగకుండా, హేమను ప్రతి రోజు కొట్టుతూ, తిట్టుతూ, నానా హింసలు పెట్టడం ప్రారంభించాడు, అయినా భర్తతోడిదే లోకమని, తనకే నగలూ లేకున్నా సరే భర్త చెంతేపడి ఉండాలనుకుంది హేమ, కాని అందుకు అవకాశమివ్వలేదు, హేమ భర్త, తనవద్ద ఉండకూడదని తల్లి గారింటికి పంపించాడు.

లోకంలో నాకన్నా హీనంగా బ్రతికేవారు చాలా మంది ఉన్నారని హేమద్వారా మరికొందరి జీవితాల ద్వారా తెలుసుకున్నాను. ఎంతో మంచివారైన మిమ్మల్ని తలచుకొని, నా తప్పుల్ని నేను తెలుసుకొని, సిగ్గుతో కృంగిపోయాను. నాపై నాకే అసహ్యం వేసింది ఉన్నంతలో తృప్తిపడకుండా నగలు కావాలని లేని కలతల్ని సృష్టించుకొని ఈ ఆరు నెలలు మీకు దూరమయ్యాను, ఎన్నో బాధల్ని అనుభవించాను" అంటు పశ్చాత్తాపాన్ని వ్యక్తపరచింది రాధ.

కృష్ణమూర్తి నిండుగా నవ్వుకున్నాడు, "ఇప్పటికైనా నిజం తెలుసుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాను రాధా, కోరికల్ని పెంచుకొని, జీవితాన్ని నరకంగా తయారుచేసికోవడం మూర్ఖుల లక్షణం, ఉన్నంతలో సంతోషిస్తూ, కోరికల్ని అణచుకొని హాయిగా జీవించడం సజ్జనుల లక్షణం. 'కోరికలే దుఃఖమునకు మూల కారణం' అని బుద్ధుడు చెప్పిన అమూల్యమైన మాటలు జీవితంలో ఎవ్వరు ఎప్పుడూ మరిచిపోరాదు, 'తృప్తిని మించిన సిరిసంపదలు లేనేలేవు రాధా' అన్నాడు దృఢంగా కృష్ణమూర్తి.

"నిజమేనండి" అంది రాధ నిండు హృదయంతో.

★